మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

ఆదివారం 4 ఫిబ్రవరి 2024 పేజీలు 8

### కృష్ణా జలాల కోసం..
# ఎంతవరకైనా వెళ్తాం
## ప్రాజెక్టులను కృష్ణా బోర్డుకు అప్పగించడం పై గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి నిరసన

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్ :** గద్వాల నియోజకవర్గ ధరూర్ మండల పరిధిలోని రేవులపల్లి గ్రామ సమీపంలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు పై గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం కేఆర్బిఎం కు అప్పగించినందుకు నిరసన తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... గురువారం కృష్ణ బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశంలో తెలంగాణ ప్రాజెక్టుల కింద ఉన్న అవుట్ లెట్స్ ని ఈఎన్సి బోర్డుకు అప్పగించారనేది వాస్తవమా కాదా...? బోర్డు సమావేశం మినిట్స్ (డ్రాఫ్ట్) పరిశీలిస్తే ఈఎన్సి అప్పగింతకు అంగీకరించారనేది అర్థమవుతుందన్నారు. దీంతోనే బోర్డు చైర్మన్ 15 అవుట్లెట్స్ నిర్వహణకు సిబ్బందిని, నిధులను అడిగారన్నారు. అవుట్ లెట్స్ అప్పగించకపోతే బోర్డు ఎందుకు సిబ్బందిని, నిధులను అడుగుతుందని, ఎవరిని గుడ్డిగా నమ్మించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని ప్రశ్నించారు. తెలంగాణ ప్రాజెక్టులు అప్పగించలేదని కృష్ణ బోర్డుతో చెప్పించాలన్నారు. గురువారం జరిగిన సమావేశంలో ఈఎన్సి ఏకపక్షంగా ప్రాజెక్టుల కింద ఉన్న కాలువల (అవుట్లెట్స్‌ను) నిర్వహణకు బోర్డుకు అప్పగిస్తామని స్పష్టంగా చెప్పారన్నారు. ప్రాజెక్టులు అంటే నీళ్లు, ఆనకట్ట ఒక్కటే కాదు.. ఆయకట్టుకు సాగు నీరు ఇచ్చే కాలువలు, తాగునీటిని అందించే కాలువలు ఉంటాయన్నారు. ఈ అవుట్లెట్స్ ని బోర్డుకి అప్పగిస్తే తెలంగాణ కోరుకున్న నీళ్లు ఎక్కడి నుంచి వస్తాయన్నారు. కృష్ణా జలాల్లో 50% తెలంగాణకు పంపిణీ కానీ లేదు రెండు రాష్ట్రాల ఇంజనీర్లు, బోర్డు ఇంజనీర్లు అవుట్లెట్స్ వద్ద ఉంటారని ప్రభుత్వం చెబుతోందన్నారు. గతంలో ఏ అధికారి లేనప్పుడే కృష్ణ నీళ్లు మనకు అందలేదన్నారు. శ్రీశైలం నుంచి రాయలసీమకు వందలాది టీఎంసీల నీటిని ఏపీ అక్రమంగా తరలిస్తున్నా కృష్ణ బోర్డు ఏనాడు మిగతా 2లో





- ఎవ్వరికి వారే అభ్యర్థులుగా ప్రచారం
- కాంగ్రెస్‌లో కొనసాగుతున్న వంశీ న్యాయయాత్ర
- బిజెపిలో పోటా పోటీ ప్రచారం
- బిఆర్‌యస్‌లో అభ్యర్థి ఎంపికపై మల్లగుల్లాలు
- జనంలోకి రాజకీయ నేతలు

# ఎన్నికల వేడి

**మహబూబ్‌నగర్‌బ్యూరో, మేజర్‌న్యూస్:** లోక్‌సభ ఎన్నికల వేళ... అన్ని రాజకీయ పార్టీలు జనంలోకి దూసుకెల్తున్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలు ఈ సారి నువ్వా నేనా అనే రీతిలో ఎన్నికల సమరానికి దిగనున్నారు. రాష్ట్రంలో అధికారం కోల్పోయిన బిఆర్‌యస్‌లో మాత్రం ఈ జిల్లా తరపున ఎంపిగా పోటీచేసే అభ్యర్థి ఎవరు అనే విషయం తేలక మల్లగుల్లాలు పడుతున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ రెండు పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. రెండి ఎంపి స్థానాలలో మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గం నుండి జనరల్ అభ్యర్థి పోటీ చేసేందుకు అవకాశం ఉంది. అదే విధంగా నాగర్‌కర్నూల్ ఎస్సీ రిజర్వుడు కావడంతో ఆ నియోజకవర్గం నుండి దళిత ప్రజా ప్రతినిధులు పోటీచేసేందుకు పోటీ పడుతున్నారు. ఈ రెండు నియోజకవర్గాల నుండి పోటీచేసేందుకు కాంగ్రెస్ బిజెపి నాయకుల మధ్య తీవ్ర పోటీ నెలకొనడంతో అభ్యర్థుల ఎంపిక ఆయా పార్టీల నేతలకు తలనొప్పి వ్యవహారంగా మారింది. మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ తరపున ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే డా॥ చల్ల వంశిచంద్ రెడ్డి ప్రచారంలో ఉన్నారు. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ చేపట్టిన జోడో న్యాయ యాత్రకు స్ఫూర్తిగా మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు కవరు అయ్యేలా న్యాయ యాత్ర చేపట్టారు. మక్తల్ నియోజకవర్గం నుండి వంశిచంద్ రెడ్డి యాత్ర ప్రారంభించగా ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యు నాయకులు, కార్యకర్తలు మద్దతు పలికి ఉత్సహంగా పాల్గొంటున్నారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక ఆహానితుని హోదాలో చల్లా వంశిచంద్ రెడ్డి న్యాయ యాత్ర చేస్తూ మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రచారం చేసుకుంటున్నారు. అయితే ఇదే సందర్భంలో బిజెపిలో కూడా అభ్యర్థులు ఎంపికపై తీవ్ర కసరస్తు జరుగుతుంది. బిజెపి అధిష్ఠాన వర్గం గెలుపు గుర్రాల కోసం అన్వేషిస్తు ఇటు మహబూబ్‌నగర్, అటు నాగర్‌కర్నూల్‌లో ధీటైన అభ్యర్థి రంగంలోకి దింపె ప్రయత్నంలో ఉంది. మహబూబ్‌నగర్ నుండి అగ్రవర్ణానికి చెందిన బిజెపి జాతీయ ఉపాధ్యాక్షురాలు డికె అరుణ, మాజీ ఎంపి ఎపి జితేందర్ రెడ్డిలు ఎవరికి మిగతా 2లో

### ప్రత్యేక అధికారులు ప్రజలకు
# ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి
### - కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** గ్రామ పంచాయతీకి నియమించబడిన ప్రత్యేక అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం ములుగు జిల్లా నుండి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డి. అనుసూయ (సీతక్క) గ్రామ పంచాయతీకి నియామకైన ప్రత్యేక అధికారుల బాధ్యతలు, విధుల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఫిబ్రవరి, 7 నుండి 15 వరకు వారం రోజుల పాటు ఆయా జిల్లాలలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ప్రత్యేక అధికారులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలకు జవాబుదారీగా ఉంటూ వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామస్థాయిలో ఏ ఒక్క ఇంటికి తాగు నీటి సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు. పారిశుధ్య వారోత్సవంలో భాగంగా ఇంటింటికీ తిరిగి ఎక్కడ ఏమి సమస్యలు ఉన్నాయి, తాగు నీటి కి పైప్ లైన్ లు ఎక్కడ లేవు, ఎక్కడైనా లీకేజీ లు ఉన్నాయా నీరు రాకపోవడానికి గల కారణాలు ఏంటి అనేది గుర్తించి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలన్నారు. ఇందుకోసం నియోజకవర్గానికి 10 కోట్ల చొప్పున కేటాయించిన నిధులను సైతం ఖర్చు చేసుకోవచ్చున్నారు. ఇప్పటి వరకు తాగు నీటికి మిషన్ భగీరథ శాఖ వారు పర్యవేక్షించేదని, ఇక నుండి గ్రామ పంచాయతీ నుండి ప్రత్యేకాధికారుల పర్యవేక్షణలో వెళుతుందన్నారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు, నర్సరీల పర్యవేక్షణ, సెగ్రిగేశన్ షేడ్, ఉపాధి హామీ వంటి అన్ని కార్యక్రమాలు సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని జిల్లాల్లో ప్రత్యేకాధికారులకు ఒకరోజు అవగాహన సదస్సు నిర్వహించి పంచాయతీ రాజ్ యాక్ట్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. ఉపాధిహామీ లో ప్రతి లేబర్ కు పని కల్పించటం, వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని వారికి పనిచేసెచోట తాగు నీరు, కనీస వైద్య సదుపాయం, నీడ కల్పించటం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 255 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించటం జరిగిందన్నారు. వారు బాధ్యతలు సైతం తీసుకున్నారని, సోమవారం ఫిబ్రవరి 5వ తేదీన ఒకరోజు ప్రత్యేకాధికారులకు ఒరియంటేషన్ ప్రోగ్రాం ఏర్పాటు చేసి పంచాయతీ రాజ్ యాక్ట్ పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. తాగునీటి సమస్య రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకునే విధంగా అదేశించటం జరిగిందన్నారు. ఫిబ్రవరి 7 నుండి 15 వరకు అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాన్ని పకడ్బందీగా మిగతా 2లో

### అదనపు కలెక్టర్ కుమార్ దీపక్
### 5వ తేదీ నుండి ఈవీఎంల
# మొదటి స్థాయి తనిఖీ



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలు త్వరలో ఉన్నందున ఈనెల 5వ తేదీ నుండి 14వ తేదీ వరకు నాగర్ కర్నూల్ కలెక్టరేట్లో రాజకీయ పార్టీల సమక్షంలో ఈవీఎంల మొదటి స్థాయి (ఫస్ట్ లెవల్ చెకింగ్) చేసినట్లు నాగర్ కర్నూల్ అదన కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఓటర్ల జాబితా సవరణ ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీ తదితరాంశాలపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు త్వరలో ఉన్నందున ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం నుండి కలెక్టరేట్ ప్రజావాణి సమావేశం మందిరంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు ఈసీఐ ప్రతినిధులచే ఈవీఎంలు, వి.వి.ప్యాట్ల మొదటి స్థాయి తనిఖీకి రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు. ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీ పారదర్శకంగా నిర్వహించేందుకు కలెక్టరేట్లోని ప్రజావాణి సమావేశ మందిరంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గం సంబంధించిన ఈవీఎంలను మొదటి స్థాయి తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎంలను అఫిడవిట్‌కు సంబంధించిన అంశాలపై కోర్టులో కేసు ఉండడం కారణం చేత నాగర్ కర్నూల్ నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎంలను ఫస్ట్ లెవెల్ చెకప్ వినియోగించడం లేదని వాటిని నాగర్ కర్నూల్ స్ట్రాంగ్ రూమ్ లోనే భద్రపరిచినట్లు తెలిపారు. జిల్లాలోని నాగర్ కర్నూలు, అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గాల్లో ఓటర్ జాబితా మార్పులు చేర్పులు నమోదుకు ఫారం 6 ద్వారా 53638 దరఖాస్తులు రాగా అందులో 42119 దరఖాస్తులు ఆమోదించగా 11511 దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందన్నారు. ఫారం 7 ద్వారా 8166 దరఖాస్తులు రాగా అందులో 7551 ఆమోదించగా 586 దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందన్నారు. మిగతా 2లో

## ఎన్నికల వేడి

(మొదటి పేజీ తరువాయి)

వారుగా టికెట్ల కోసం తమ తమ రూట్లలో ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఇప్పటికే రెండుసార్లు అవకాశం వచ్చి నిరాశకు గురైన బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్ బిసి వాదంతో ప్రజల్లోకి వెళ్తున్నారు. ఈయన కూడా జాతీయ స్థాయి నాయకులతో సన్నిహిత సంబందాలు కలిగి ఉండడంతో టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు. మరోసారి ప్రధాని నరేంద్రమోడి అధికారంలోకి వస్తారని కమలం పువ్వు గుర్తును వాల్ పెయింటింగ్ ద్వారా బిజెపి నాయకులు ప్రచారానికి దిగారు. కాగా బిఆర్‌యస్ నాయకులు మాత్రం లోక్‌సభ ఎన్నికలపై పెద్దగా ఆసక్తి చూపడంలేదు అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానాలకు చివరి నిమిషంలో నామమాత్రంగా అభ్యర్థులను ఎంపిక చేయవచ్చు అని ప్రచారం జరుగుతుంది. మొత్తంమీద ఈ జిల్లాలో లోక్‌సభ ఎన్నికల వాతావరణం వెడెక్కింది.

## ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇంటింటి చెత్త సేకరణ, ప్లాస్టిక్ నియంత్రణ పై చర్యలు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఉపాధిహామీ పనులు ప్రతి జాబ్ కార్డ్ హెూల్డర్ కు పని కల్పించే విధంగా ఆదేశాలు జారిచేస్తామని ఎక్కడా సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సల్తనియ, పంచాయతీరాజ్ కమిషనర్ హనుమంత్ రావు, జిల్లా నుండి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా అధికారులు, ఎంపీడీవో లు, ప్రత్యేకాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి స్థాయి తనిఖీ

(మొదటి పేజీ తరువాయి)

ఫారం 8 ద్వారా 16388 దరఖాస్తులు రాగా అందులో 15618 దరఖాస్తులను ఆమోదించగా 744 దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయని ఆయన తెలిపారు. జిల్లాలో ఉన్న డూప్లికేట్ ఓట్లు తొలగించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు దృష్టి సారించి బిఎల్ఓ లకు దరఖాస్తులను అందజేయాలని సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 5856 మంది ఓటర్లకు పుట్టిన సంవత్సరం 1900 గా తప్పుగా నమోదయిందని అలాంటి వారి నుండి బిఎల్వోలకు ఆధార్ కార్డు గాని లేదా డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్లను అందజేసి పుట్టిన సంవత్సరాన్ని మార్చుకోవాల్సిందిగా సూచించారు. అందుకు బిఎల్ఓలకు అలాంటి వారి ధ్రువీకరణ పత్రాలను అందజేయాలని సూచించారు. అంతకుముందు అదనపు కలెక్టర్ రెవిన్యూ సీతారామారావు రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈవీఎంల మొదటి స్థాయి తనిఖి వివరాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు నాగర్ కర్నూల్ ఆర్టీవో రామ్ రెడ్డి, కాంగ్రెస్ టిడిపి బిజెపి సిపిఐ బిఆర్ఎస్ పార్టీల నుండి బాలకృష్ణ వెంకటయ్య శివశంకర్ హుస్సేన్ ఎన్నికల సెక్షన్ సూపర్డెంట్ జాకీర్ అలీ, ఎన్నికల డిటి రఘు అచ్చంపేట కొల్లాపూర్ తాహసిల్దార్లు పాల్గొన్నారు.

## ఎంతవరకైనా వెళ్తాం

(మొదటి పేజీ తరువాయి)

అడ్డుకోలేదన్నారు. ఇప్పుడు ఔట్లెట్స్ తీసుకొని బోర్డు అడ్డుకుంటుందని అంటే ఎలా నమ్ముతామన్నారు. కేసీఆర్ నాయకత్వంలో భారాస ప్రభుత్వం పదేళ్ళుగా బోర్డులను ప్రాజెక్టులను బోర్డుకు అప్పజెప్పకుండా విజయవంతంగా అడ్డుకుందన్నారు. అంతరాష్ట్ర నదీ జలాల చట్టం ప్రకారం తెలంగాణ, ఏపీల మధ్య కృష్ణా జలాల పంపిణీకి సెక్షన్ 3 ప్రకారం కేంద్ర ప్రభుత్వం కృష్ణ ట్రిబ్యునల్ కు బాధ్యత అప్పగించిందన్నారు. పంపిణీ అంశం ట్రిబ్యునల్ వద్ద తేలకముందే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టుల అవులెట్లను బోర్డుకు అప్పజెప్పడం అంటే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మోడీకి దాసోహం అయినట్లే కదా అన్నారు. పాలమూరు జిల్లాకు కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని ఐదు జిల్లాలకు స్థానికుడైన రేవంత్ రెడ్డి తీవ్ర అన్యాయం చేస్తున్నారనేది ప్రాజెక్టులు అప్పగింత ద్వారా తేటతెల్లమవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ప్రధాన కాలువ విస్తరణ చేపట్టారని, దీన్ని ఏనాడు ఆ పార్టీ అడ్డుకోలేదన్నారు. ఇప్పుడు దర్జాగా ఏపీ ప్రభుత్వం రోజుకు 8 టీఎంసీల నీటిని పోతిరెడ్డిపాడు ద్వారా తరలించి ఏపీలోని రిజర్వాయర్లలో నిలువ చేసుకుంటుందన్నారు. తెలంగాణలో కృష్ణా జలాల నిల్వకు కేసీఆర్ సర్కారు ఐదు భారీ జలాశయాల నిర్మాణం చేపడితే (పాలమూరు రంగారెడ్డి కింద) ఆ ప్రాజెక్టును అడ్డుకునేందుకు కాంగ్రెస్ నాయకులు కేసుల మీద కేసులు వేశారన్నారు. కేంద్రం నుంచి అనుమతులు రాకుండా అడ్డుకున్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. ఇప్పుడు పాలమూరు ప్రాజెక్టుని పండబెట్టి కొత్తగా నారాయణపేట కొడంగల్ నిర్మాణాన్ని తెరపైకి తేవాలనేది రేవంత్ రెడ్డి కుట్ర అన్నారు. కొడంగల్, నారాయణపేట ఎత్తిపోతలకు బారాస ఎంత మాత్రం అడ్డంకి కాదన్నారు. కానీ ఇప్పటికే ప్రతిపాదించిన పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల్లో ఆ ప్రాంతానికి కూడా కాలువ నిర్మాణానికి టెండర్లు పూర్తయ్యాయన్నారు. ఈ టెండర్లను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. కృష్ణా జలాలను బోర్డుకు ధారాదత్తం చేసి ఏపీలో అధికారంలోకి రావాలనేది కాంగ్రెస్ కుట్రలో భాగమే అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ హక్కుల పరిరక్షణ విషయంలో భారాస రాష్ట్ర సమితి కార్యకర్తలు ప్రాణాలు ఒడ్డీ పోరాడుతారన్నారు. శ్రీశైలం నాగార్జునసాగర్ ప్రాజెక్టులపైకి వెళ్లి హక్కులను నిలదీసేందుకు కూడా మనకు అవకాశం లేకుండా కేంద్ర ప్రభుత్వ బలగాలను పెట్టారన్నారు. సాగర్ కుడివైపు ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ఆక్రమించుకుందని, అటువైపు తెలంగాణ అధికారులనే పోనివ్వడం లేదన్నారు. మరి బోర్డుకు ప్రాజెక్టులు అప్పగిస్తే మరింత ఇష్టారాజ్యంగా మారదన్న గ్యారెంటీ ఏంటన్నారు. దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఆలోచించడం లేదన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇష్టారీతిన ఇచ్చిన హామీలను అమలు చేయలేక చతికల పడుతోందన్నారు. ప్రజలను హామీల నుంచి దృష్టి మళ్లించేందుకే కృష్ణా జలాల వివాదాలను సృష్టిస్తున్నట్లు అర్థమవుతుందన్నారు. ప్రజలు ఆలోచన చేయాలని, ప్రధానంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వాసులు కృష్ణాజల్లాలో జరుగుతున్న అన్యాయాన్ని అవగాహన చేసుకుని చైతన్యవంతులు కావాలన్నారు. కేసీఆర్ ఒక్కరే తెలంగాణ హక్కులకు రక్షణ కల్పిస్తారనేది అనేది అందరూ గుర్తిస్తేనే తెలంగాణ భవిష్యత్తు బాగుంటుందన్నారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పత్తా లేకుండా పోయారన్నారు. తెలంగాణకు ప్రాణప్రదమైన కృష్ణా జలాల హక్కుల విషయమై ఇంత వివాదం జరుగుతుంటే మంత్రి ఎక్కడ నిద్రపోతున్నా రన్నారు. ఉత్తంకుమార్ రెడ్డికి, రేవంత్ రెడ్డికి ఎంతసేపటికి రాజకీయాల మీద యావ తప్ప మరొకటి లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజల్లో నుంచి తొలగించాలని అబద్ధాల ప్రచారం తప్ప రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని ఎంత మాత్రం లేదని ఎమ్మెల్యే మండిపడ్డారు. ఇందుకేనా నల్గొండ, ఖమ్మం, రంగారెడ్డి, పాలమూరు జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి అత్యధికంగా సీట్లు ప్రజలు అప్పగించింది, ప్రజలారా గమనించండి అన్నారు. కృష్ణాజిల్లాలో జవహర్ నెట్టెంపాడుకు 21 టిఎంసిల నికర జలాల కేటాయింపు ఉందన్నారు. రాజీవ్ బీమాకు 20 టీఎంసీలు, కోయిల్ సాగర్ కు 3.9 టీఎంసీల నికర జలాల కేటాయింపు ఉందన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వమే ఈ నికరజలాలకు కేటాయింపులు ఇవ్వగా... ఇప్పుడు రేవంత్ రెడ్డి నకిలీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నీటిని ఏపీకి ధారాదత్తం చేస్తోందన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతలకు వరద జలాల్లో 40 టీఎంసీల కేటాయింపులు కూడా ఉన్నాయన్నారు. ఇప్పుడు శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులను బోర్డుకు అప్పగిస్తే భవిష్యత్తులో కేటాయింపులు ఉన్న పాలమూరు ప్రాజెక్టులను కూడా అప్పగించరన్న గ్యారెంటీ ఏముంది? దీనికి కాంగ్రెస్ భరోసా ఇస్తుందా? వరద జలాల ఆధారంగా నిర్మించిన కల్వకుర్తి ఎత్తిపోతల పథకం వృధాగా మారిపోదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి కృష్ణాజల్లాలో 81 టీఎంసీల కేటాయింపు ఉందని, దీన్ని రాష్ట్ర విభజన అనంతరం 66:34 నిష్పత్తిలో కేటాయింపులు జరుగుతున్నాయన్నారు. తాత్కాలిక పద్ధతిలో 50% కేటాయింపులు తెలంగాణకి ఇవ్వాలని కేసీఆర్ సర్కారు పోరాడుతూ వస్తుందన్నారు. దీనిలో భాగంగానే సుప్రీంకోర్టులో కేసు వేసిందన్నారు. కేసీఆర్ ఒత్తిడి మేరకు గత ఏడాది కేంద్ర ప్రభుత్వం బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కు నీటి పంపిణీ బాధ్యతలను పరిష్కరించాలని అప్పగించిందన్నారు. ఈ కేసు ట్రిబ్యునల్ లో కొనసాగుతూ ఉందన్నారు. అప్పటివరకు కృష్ణా బోర్డుకు ప్రాజెక్టులు అప్పగిస్తామని కేసీఆర్ సర్కారు చెబుతూ వచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అడ్డగోలుగా ప్రాజెక్టులను అవుట్ల పేరుతో అప్పగించిందన్నారు. పాలమూరు జిల్లా వాసులు తమ భవిష్యత్ తరలకోసం తమ జిల్లాను మళ్ళీ వలసల జిల్లాగా కాకుండా కృష్ణా జలాలను సద్వినియోగం చేసే విధంగా మెల్కొనాల్సిన అవసరం ఉందన్నారు. కృష్ణా జలాలను బోర్డుకు అప్పగిస్తే జోగులాంబ గద్వాల జిల్లాకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఎగువన ఉన్న కర్ణాటక, మహారాష్ట్రల నుండి దిగువన ఉన్న జురాలకు, నెట్టెంపాడు, తుమ్మిల్ల లాంటి ప్రాజెక్టులు నీటి ఎద్దడిని ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి రాజశేఖర్ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రఘువర్ధన్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, భగీరథ వంశీ, కురుమన్న, చంద్రరాములు, ఈశ్వర్, నాయకులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## ఎస్ఐ రవిని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాజాపూర్, మేజర్‌న్యూస్:** రాజాపూర్ మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన కే.రవిని శనివారం రాజాపూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆయన ఛాంబర్ లో ఎస్ఐని కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్ఐని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో గోవర్ధన్ రెడ్డి, రమేష్ రెడ్డి, నసీర్ బేగ్, వనపర్తి నరహరి, గోనెల రమేష్, వనపర్తి రమణ, శివారెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, లక్ష్మణ్ నాయక్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## స్పెషల్ ఆఫీసర్ కు సన్మానించిన గ్రామ పంచాయతీ సిబ్బంది



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలానికి నూతన స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు తీసుకున్న భాస్కర్ కి సన్మానించిన గ్రామపంచాయతీ సిబ్బంది. శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపిన గ్రామపంచాయతీ సిబ్బంది.

# వివా హాస్పిటల్స్ ఉదారత్వం.. బార్కెడ్ల బహుకరణ..

- జాలుగడ్డ తాండ మాజీ గ్రామ సర్పంచ్ గంగా రవి నాయక్ ఆధ్వర్యంలో అందజేత
- అభినందించి సన్మానించిన ఎస్సై తిరుపాజీ
- మరో 10 బార్కెడ్ల బహూకరణకు రవి నాయక్ హామీ

**బాలానగర్ మేజర్ న్యూస్ :** బాలానగర్ లాంటి చౌరస్తాలలో ప్రమాదాల నివారణ కోసం దాతలు భారీకేర్లను బహుకరించడం ఎంతో అభినందిం చదగ్గ విషయమని బాలానగర్ ఎస్ఐ తిరుపాజీ పేర్కొన్నారు. శనివారం ఈ మేరకు షాద్ నగర్ వివా హాస్పిటల్స్ డాక్టర్ శ్రీనివాస్ వాడిత్య సహకారంతో జాలుగడ్డ తాండ మాజీ గ్రామ సర్పంచ్ గంగా రవి నాయక్ ఆధ్వర్యంలో 10 భారీకేడ్లను ఎస్ఐ తిరుపాజీ చేతుల మీదుగా అందజేయడం జరిగిందని వెల్లడించారు. సమాజ హితం కోసం, ప్రజల శ్రేయస్సు కోసం ఆలోచించే మానవతా వాదులు స్వచ్ఛందంగా ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎస్ఐ అభిప్రాయపడ్డారు. బాలానగర్ జాతీయ రహదారిపై వాహనాల వేగం అధికంగా ఉంటుందని, తద్వారా ప్రమాదాలు అధికంగా చోటు చేసుకుంటున్నాయని అన్నారు. వీటి నివారణకు ప్రత్యామ్నాయ చర్యలలో భాగంగా భారీకేడ్లను బహుకరించడం జరిగిందని తెలిపారు. జాతీయ రహదారిపై బాలనగర్ జాతీయ రహదారిపై ఇటీవలే రోడ్డు ప్రమాదం జరిగి ఐదు మంది దుర్మరణం చెందిన విషయం విషయాలను దృష్టిలో పెట్టుకొని తాను ముందుకు రావడం జరిగిందని దాత వివా హాస్పిటల్ డాక్టర్ శ్రీను నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై తిరుపాజి కేతవత్ రవి నాయక్ ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ పోలీస్ సిబ్బంది, జాలుగడ్డ తండా రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.






## 28న సైన్స్ దినోత్సవం

**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** జాతీయసైన్స్ దినోత్సవం ( ఫిబ్రవరి 28) ను పురస్కరించుకొని ఈనెల 28 న తెలంగాణ రాష్ట్ర శాస్త్ర, సాంకేతిక మండలి (టీఎస్ కాస్ట్) మరియు పర్యావరణ పరిరక్షణ, శిక్షణ, పరిశోధన సంస్థ (టిపిటిఆర్ఐ) ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాలు జరగనున్నాయి అని, ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థులకు జిల్లా, రాష్ట్రస్థాయిలలో వివిధ పోటీలను నిర్వహించబోతున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ శనివారం ఓ ప్రకటనలో తెలియజేశారు. "సుస్థిర భవిష్యత్తు కోసం విజ్ఞాన శాస్త్రం" అనే ప్రధాన అంశంగా ఈ-వ్యర్థాన్ని తగ్గించడం, ఆరోగ్యకరమైన జీవన విధానాలు అనుసరించడం, సుస్థిర ఆహార వ్యవస్థలను అనుసరించడం, సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నిషేధించడం, నీటిని సంరక్షించడం ,ఇంధనాన్ని సంరక్షించడం అనే అంశాల ను ఇతివృతంగా తీసుకొని పాటలు, పద్యాలు, చిత్రలేఖనం, ఉపన్యాసం మొదలగు విభాగాలలో పాఠశాల విద్యార్థులకు పోటీలను నిర్వహిస్తారు .ఈ మేరకు జిల్లా విద్యాశాఖకు సమాచారం పంపించారు. మొదటగా పోటీలను జిల్లా స్థాయిలో నిర్వహించి, ప్రతి జిల్లా నుంచి ఆయా విభాగాల్లో ప్రతి విభాగంలో ముగ్గురు చొప్పున విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తారు .ఈ ప్రక్రియ ఈనెల 12 వరకు పూర్తి చేయాలి. అనంతరం రాష్ట్రస్థాయిలో టీఎస్ కాస్ట్ , ఇపిటిఆర్ఐ ఆధ్వర్యంలో పోటీలను రవీంద్ర భారతి, హైదరాబాదు నందు నిర్వహిస్తారు. రాష్ట్రస్థాయి విజేతలకు ఈనెల 28న హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగే సైన్స్ దినోత్సవ సంబరాల కార్యక్రమంలో భాగంగా బహుమతులు మరియు ధ్రువీకరణ పత్రాలను అందజేస్తారు. ఇందులో పాల్గొనడానికి ఆసక్తి గల ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు 6-10వ తరగతి వరకు గల విద్యార్థులు అందరూ 12.02.24 నాడు ఉదయ%శీ% 10.00 వరకు జిల్లా సైన్స్ మ్యూజియం, పిల్లలమర్రి పార్క్ దగ్గర, మహబూబ్నగర్ కు రావలసి ఉంటుందని తెలియజేశారు . మిగతా వివరాలకు జిల్లా సైన్స్ అధికారి బి. శ్రీనివాసులు 8897155001 కు సంప్రదించవచ్చు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ముడుమాల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జిల్లా వైద్య శాఖ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్, డాక్టర్ ప్రవీణ అధ్వర్యంలో రెండు రోజుల పాటు విద్యార్థులకు హెల్త్ క్యాంపు నిర్వహించి 120 మంది విద్యార్థులకు బ్లేడ్ టేస్ట్, ఎత్తు,బరువు,తో పాటు అర్బిఎస్కె హిమోగ్లోబిన్ వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం వైద్యులు, ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజూ వ్యాయామం చేస్తూ మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అప్పుడే రోగనిరోధకశక్తి పెరుగుతూ విద్యార్థులు ఆరోగ్యంగా, చదువులో చురుగ్గా, ఉంటారని సూచించారు. విద్యార్థులకు అవసరమైన పరీక్షలకు ఇతరత్రా ఆరోగ్య సమస్యలకి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలో వైద్యసదుపాయం అందిస్తామన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిజాముద్దీన్, సంతోష్ కుమార్, ఎఎన్ఎం సరిత, ఫార్మసిస్టు భాగ్యలక్ష్మి, వైద్య బృందం,ఉపాధ్యాయు బృందం తదితరులు పాల్గొన్నారు.

## నేడే జిల్లా స్థాయి సైకిలింగ్ పోటీలు



**మక్తల్,మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర సైకిలింగ్ అసోసియేషన్ ఆదేశాల మేరకు,నారాయణపేట జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, నేడు ఉదయం 9 గంటలకు మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ లో బాలబాలికలకు 14, సం, లోపు, 17 సం, లోపు జిల్లా స్థాయి సైకిలింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు విశ్రాంత పీఈటి బి.గోపాలం తెలిపారు. జిల్లాలోని ఆసక్తి గల బాలబాలికలు సొంత సైకిల్ తో హాజరుకావాలని, రోడ్డు స్పీడ్ సైకిల్ రేస్ 2 కి.మీ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి నగదు బహుమతి తో పాటు, మెడల్స్ నుఅందజేస్తామని బి.గోపాలం తెలిపారు .ఈ కార్యక్రమంలో నిర్వాహన కార్యదర్శులు, పిఈటి లు అబ్రిష్ ,రాఘవేందర్, రాకేష్, రమేష్ కుమార్, దామోదర్ పాల్గొంటారని ఆయన తెలిపారు. జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ సభ్యులందరూ తప్పకుండా హాజరుకావాలని బిగోపాలం తెలిపారు. మిగతా వివరాలకు 77 02 71 31 39 ను సంప్రదించలని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన జడ్పీ చైర్ పర్సన్ మరియు దీపక్ ప్రజ్ఞ





**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం భావి భారత ప్రధాని కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో న్యాయ యాత్ర సందర్భంగా ఐజ పట్టణంలో టిపిసిసి అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావల్లి ఆచారి ఆధ్వర్యంలో తిక్క వీరేశ్వర స్వామి ప్రీమియర్ లీగ్ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులు జడ్పీ చైర్పర్సన్ సరిత తిరుపతయ్య మాజీ శాసనసభ్యులు డాక్టర్ సంపత్ కుమార్ తనయుడు దీపక్ ప్రజ్ఞ హాజరై రిబ్బన్ కటింగ్ చేసి టోర్నమెంట్ ను ప్రారంభించి క్రీడాజ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ యువతను ప్రోత్సాహపరచుటకు, మానసిక శారీరక దృఢత్వానికి ఉపయోగపడే ఇలాంటి టోర్నమెంట్ నిర్వహించడం ఎంతో సంతోషదాయకమని అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా ఇలాంటి టోర్నమెంటులను నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ యువతను ముందుకు నడిపిస్తుందని.అన్నారు.నిర్వాహకుడు మాస్టర్ షేక్షావలి ఆచారి మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ ఏర్పాటు ముఖ్యంగా ఏఐసీసీ కార్యదర్శి మాజీ శాసన సభ్యులైన డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ప్రోత్సాహంతో యువతకు ఇలాంటి అవకాశం కల్పించామని మున్ముందు ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ఐజ పట్టణాన్ని కాకుండా అలంపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్డిఎస్ మాజీ చైర్మన్ సీత రామిరెడ్డి యువ నాయకుడు, బహుమతుల ప్రదాత మురారి సోమశేఖర్ రెడ్డి, సీనియర్ అడ్వకేట్ మధుసూదన్ బాబు, గద్వాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శంకర్, జానయ్య, కౌన్సిలర్ రానెమ్మ, జిల్లా కాంగ్రెస్ నాయకులు, అలంపూర్ తాలూకా అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు దితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ గావ్ ఛలో అభియాన్ కార్యక్రమం



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాగపూర్ గ్రామంలో శనివారం గావ్ ఛలో అభియాన్ వర్క్ షాప్ కర్యక్రమం మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు అజయ్ గౌడ్ సమక్షంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ సీనియర్ నాయకుడు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి రావడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల లో పార్టీ అభివృద్ధి అందరూ మనస్ఫూర్తిగా కృషి చేయాలని, తమది జాతీయ పార్టీ అని దానికి కొన్ని మార్గ నిర్దేశాలు ఉంటాయని,వాటి అనుగుణంగా అందరూ నడుచుకోవాలి ,అలాగే యువతకు ప్రజలకు పార్టీ యొక్క విధి విధానాలపై సరి అయిన అవగాహన కల్పించి పార్టీ నీ బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన తో ప్రతాప్ రెడ్డి,జమ్ములు ,ఎం మల్లేష్, పరుశురాం, కరుణాకర్ రెడ్డి, పరిపూర్ణ చారి, రాము , శ్రీశైలం,డి మల్లేష్, ఐటీ సెల్ కన్వీనర్ విజయ్,బి రాము,డి రాము, మహేష్,పాటు పార్టీ ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## జడ్పిటిసి ఆదేశాలతో రోడ్డు గుంతలను పూడ్చిన సిబ్బంది



**అలంపూర్ మేజర్ న్యూస్:** అల్లంపూర్ మున్సిపాలిటీలోని ఆర్ అండ్ బి రోడ్డుపై అనేకచోట్ల గుంతల మయంగా రోడ్డు ఉండడంతో స్పందించిన జడ్పిటిసి శంషాద్ ఇస్మాయిల్ ఆదేశాల మేరకు అల్లంపూర్ కోర్టు పరిధిలోని, బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ముందు, తీవ్రంగా ఆర్ అండ్ బి రోడ్డు గుంతలమయం కావడంతో అటు వెళ్లే వాహనదారులు చాలా ఇబ్బందులు పడడంతో గుంతలను పూడ్చాలని జెడ్పిటిసి మున్సిపల్ అధికారులను ఆదేశించడంతో వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి ఆర్ అండ్ బి రోడ్డుపై పడిన గుంతలను మునిసిపల్ సిబ్బందితో పూడ్చి వేశారు. ఇది దూర ప్రాంతాల నుంచి ద్విచక్ర వాహనాలలో ఆలయాలకు ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు ఈ గుంతల మయంతో అనుకోకుండా ప్రమాదాలు జరుగుతుండడంతో గత కొన్ని నెలల నుండి మున్సిపల్ సిబ్బంది పట్టించుకోకపోవడంతో స్పందించిన జడ్పిటిసి శంషాద్ ఇస్మాయిల్ వెంటనే మున్సిపల్ ఏ ఈ తో మాట్లాడి ఆర్ అండ్ బి రోడ్డుపై పడిన గుంతలను పూడ్చే విధంగా చర్యలు తీసుకోవడంతో అల్లంపూర్ ప్రజలు ప్రయాణికులు సంతోషించారు. గత కొన్ని నెలలుగా అలంపూర్ ప్రజలు మున్సిపల్ సిబ్బందితో అనేకమార్లు మొరపెట్టుకున్న రోడ్లను పూడ్చకపోవడంతో వారిపై ప్రజలు మండిపడ్డారు. ఎట్టకేలకు ఆర్ అండ్ బి రోడ్లపై గుంతల మయంగా ఉన్న రోడ్లను పూడ్చే విధంగా కృషిచేసిన జడ్పిటిసి శంషాబాద్ ఇస్మాయిల్ కు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అద్వానికి భారతరత్న చరిత్ర పుస్తకాల్లో ఉత్తమ ఎంపికగా నిలిస్తుంది

### -బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్

మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ : భారత రాజకీయాలలో తనకంటూ ఒక్క ప్రత్యేక అధ్యాయాన్ని లికించుకున్న నాయకుడు మాజీ ఉప ప్రధాన మంత్రి లాల్ కృష్ణ అద్వానికి అత్యున్నతమైన భారతరత్న అవార్డు రావడం చాలా సంతోషకరమైన విషయమని పాలమూర్ మోదీ, బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 1980 వ సంవత్సరంలో ఏర్పడిన భారతీయ జనతా పార్టీ నేడు తిరుగులేని స్థాయిలో ఉండడం కోసం ఎల్. కె అద్వానీ ఎంతో శ్రమించారని పాలమూర్ మోదీ కొనియాడారు. 1986 నుండి 1991 మధ్య రెండవ బిజెపి జాతీయ అధ్యక్షులుగా పనిచేసి బిజెపిని ప్రజల మధ్యలోకి తీసుకెళ్ళారని గుర్తుచేశారు. మెజారిటీ భారతీయుల మనోభావాలు ప్రతీకగా నిలిచి, దృఢ చిత్తంతో అయిన చేప్పట్టిన కరహాక్రమలు దేశ రాజకీయాలను ఎంతో ప్రభావితం చేసాయి. అద్వానీ పేరు వినగానే ఎవరికైనా రథయాత్ర స్ఫురణకు వస్తుంది. అయోధ్యలో రామమందిరం నిర్మాణం కోసం అద్వానీ చేసిన రథయాత్రను ప్రతి ఒక్క భారతీయుడు నిరంతరం గుర్తిస్తున్నారని శాంతికుమార్ పేర్కోన్నారు. అయోధ్యలో రామమందిరం నిర్మాణం కోసం చేప్పట్టిన రథయాత్ర భారత రాజకీయ, పాలన వ్యవస్థలో కీలక మలుపును తీసుకొచ్చింది. దేశానికి హోంమంత్రి గా చేసిన అయిన సేవలు చిరస్మరణీయమైనవి. ఉపప్రధాని గా, కేంద్ర మంత్రి గా, ప్రతిపక్ష నేతగా అద్వానీ ప్రజా పక్షం వహించారు. అందుకే వారు ఉత్తమ పార్లమెంటరియన్ గా నిలిచారని అన్నారు. సరైన సమయంలో ప్రభుత్వం లాల్‌కృష్ణ అద్వానీకి భారతరత్నతో సత్కరించడం చరిత్ర పుస్తకాల్లో ఉత్తమ ఎంపికగా నిలిచిపోతుందని, ఇందుకుగాను మోదీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పారు

## గ్లాస్ యూనియన్ అధ్యక్షుడిగా బిక్షపతి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి గ్లాస్ యూనియన్ అధ్యక్షుడిగా ఆందోజు బిక్షపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం పట్టణంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం కల్వకుర్తి అధ్యక్షులు భోజరాజు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, కోశాధికరి యాదయ్య, ఉపాధ్యక్షులు పడకంటి రాజు, దర్శన్ రెడ్డి రాజు గౌడ్ అధ్వర్యంలో కల్వకుర్తి గ్లాస్ యూనియన్ ఎన్నుకున్నారు, ప్రధాన కార్యదర్శిగా సాయికుమార్, హరీష్, ఉపద్యక్షులు వెంకటేష్, కోశాధికారిగా బాలరాజు, విక్రమ్, యూనియన్ సభ్యులు శివ, రాజు, వెంకటేష్, శ్రీకాంత్, తదితరులను ఎన్నుకున్నారు, భవన నిర్మాణ గ్లాస్ సంఘం ఏర్పడడం సంతోషంగా ఉందని, సంఘం సమస్యలపై కృషి చేస్తానని సంఘం అధ్యక్షుడు బిక్షపతి పేర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం మున్నలూరు గ్రామానికి చెందిన కావాలి చిన్న బాలస్వామి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఎమ్మెల్యే మెగా రెడ్డి 5000 రూపాయలు పంపించగా ఆ కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు అందజేశారు గ్రామానికి చెందిన బాలస్వామి మృతి చెందిన విషయాన్ని గోపాల్పేట మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సత్య శిలారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో స్పందించి ఐదు వేల రూపాయలను పంపించగా ఆ రూపాయలను బాధిత కుటుంబానికి గ్రామ అధ్యక్షుడు దీర మల్లు యాదవ్ అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**వడ్డేపల్లి మేజర్ న్యూస్:** రాజోలి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన జగదీశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించిన రాజోలి గ్రామ మాజీ ఉపసర్పంచ్ గోపాలు కురువ జయన్న కే రంగస్వామి మాజీ సర్పంచ్ భూషణం. ఆశీర్వాదం .పాపిరెడ్డి .తలారి దాసన్న. పులిగంటి చంద్రయ్య .ఆచారి మధు పాల్గొన్నారు.

## మూసాపేట ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు




**మూసాపేట్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో నూతన ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన సుజాతను శనివారం మూసాపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించిన నూతన ఎస్ఐ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఎస్సైమాట్లాడుతూ మండలంలోని ప్రజలందరికీ శాంతి భద్రతలు పరిరక్షించడానికి కృషి చేస్తానన్నారు. అలాగే ప్రజలందరు సహకరించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ తిరుపతయ్య గౌడ్, మహేందర్, శ్రీనివాస్ శర్మ, నారాయణ, ఖలీల్, సలాం, ఖాదర్, ఎండి పాషా, పాల్గొన్నారు.

## ఎంఈఓకు సమ్మె నోటీస్ అందించిన మధ్యాహ్న భోజన కార్మికులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్, సిఐటియు యూనియన్ కల్వకుర్తి కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16వ తేదీన జరిగే దేశీయాపిత సార్వత్రిక సమ్మెలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు పాల్గొంటారని కోరుతూ శనివారం ఎంఈఓ కార్యాలయ సిబ్బంది స్రవంతి కి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతు కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా జాయింట్ ప్లాట్ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో అన్ని కేంద్ర కార్మిక సంఘాలన్నీ అదేవిధంగా వివిధ రంగాల ఉద్యోగ సంఘాలు అఖిలభారత ఫెడరేషన్లు మరియు సంయుక్త కిసాన్ మోర్చా అఖిల భారత స్థాయిలో కార్మికుల సమ్మె తో గ్రామీణ భారత్ బంద్ పాటించాలని నిర్ణయించాయన్నారు. అందులో భాగంగానే మధ్యాహ్న భోజన పథక కార్మికులు కూడా వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మెలో పాల్గొంటున్నారని తెలిపారు. కేంద్ర స్కీములకు బడ్జెట్ తగ్గించకుండా స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని, అవసరమైన గ్యాస్ ను సబ్సిడీకి ఇవ్వాలన్నారు, అదేవిధంగా గుర్తింపు కార్డులు ప్రభుత్వం ఇవ్వాలని, ప్రొసీడింగ్స్ ఆర్డర్లు ఇవ్వాలన్నారు, అక్రమ తొలగింపులు, రాజకీయ వేదింపులు ఆపాలని వంట షెడ్లు వంటపాత్రలు కార్మికులకు కాటన్ బట్టల యూనిఫాంను తదితర మౌలిక వసతులు కల్పించాలన్నారు, సామాజిక భద్రత కల్పిస్తూ ప్రమాద బీమా, పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి కమిటీ అధ్యక్షురాలు అనురాధ, కార్యదర్శి శాంతమ్మ, ఉపాధ్యక్షురాలు నిర్మల ,సహాయ కార్యదర్శి యాదమ్మ, లక్ష్మి, కాశమ్మ వెంకటమ్మ ,యాదమ్మ, మంజుల, అనసూయ, పద్మ ,తదితరులు ఉన్నారు.

## ఆర్డబ్ల్యూఎస్ అధికారుల నిర్లక్ష్యంతో మిషన్ భగీరథ నీరు రావడం లేదు



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** అలంపూర్ మున్సిపాలిటీలోని మూడు, నాలుగు, వార్డులలో ఆర్డబ్ల్యూఎస్ అధికారుల నిర్లక్ష్యంతో మిషన్ భగీరత మీరు రావడంలేదని నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఎండి .ఇంతియాజ్ అలీ అధికారులపై తీవ్రంగా మండిపడ్డాడు. శనివారం రోజు మున్సిపాలిటీలోని బీఆర్ఎస్ ఫంక్షన్ హాల్ సమీపంలో మిషన్ భగీరథ పైప్లైన్ లీకేజ్ ని కౌన్సిలర్ ఇంతియాజ్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మిషన్ భగీరత నీరు లీకేజీ పైప్ లైన్ పారించడంలో చాలా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. మూడు నాలుగో వార్డ్ లకు నీరు సక్రమంగా రావడం లేదని ప్రతి రెండు రోజులకు ఒకసారి లీకేజీలతో ప్రజలు చాలా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మిషన్ భగీరథ పైప్లైన్ కు హెయిర్ వాల్స్ ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చూపాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కోరారు. గుందిమల్ల గ్రామానికి వెళ్లే ట్యాంకు వద్ద కోర్టు సమీపంలో ఇంకా ఎక్కడెక్కడ అవసరం ఉందో అన్నిచోట్ల ఎయిర్ వాల్స్ పెట్టించాలని ఇప్పుడు రాబోయేది ఎండాకాలం అని కాబట్టి అధికారులు పరిస్థితిని అర్థం చేసుకొని తొందరగా ఎయిర్వాల్సు ఏర్పాటు చేయాలని కోరారు.

## కేంద్రంలో మళ్లీ బీజేపి పార్టీ అధికారంలోకి వస్తుంది

### - బిజెపి మండల అధ్యక్షులు వరికుప్పల ఆంజనేయులు



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** కేంద్రంలో మళ్లీ బీజేపి పార్టీ అధికారంలోకి వస్తుందని బిజెపి మండల అధ్యక్షులు వరికుప్పల ఆంజనేయులు అన్నారు శనివారం అచ్చంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన రూరల్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని బిజెపి మండల అధ్యక్షులు వరికుప్పల ఆంజనేయులు ఆధ్వర్యంలో పల్లెకు పోదాం అభియాన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ముక్తాల రేనయ్య పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ గ్రామనీకి ప్రవాస్ కార్యకర్తలు వెళ్ళి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గత 10 సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల లబ్దిదారులను ప్రవాస్ కార్యకర్తలు కలిసి 2024 ఎన్నికల్లో మరొకసారి నరేంద్ర మోడీ ప్రభుత్వ ఏర్పాటు లక్ష్యంగా పనిచేయాలని కోరారు రానున్న మరోసారి బీజేపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేశామని తెలిపారు కార్యక్రమంలో గిరిజన మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పత్య నాయక్ ,దేవేందర్ రెడ్డి, అఖిల్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, గణేష్,రమేష్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో మున్సిపల్ సర్వ సభ్య సమావేశం





**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరమ్ ఆదేశాల మేరకు (తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్) మునిసిపల్ యూనియన్ జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ సర్వ సభ్య సమావేశం ను శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్జీవో యూనియన్ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు నాగార్జున గౌడ్ మాట్లాడుతూ టీఎన్జీవో యూనియన్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ విషయమై యూనియన్ సభ్యులు అందరూ కలిసి చర్చించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమం లో టీఎన్జీవో మున్సిపల్ జిల్లా అధ్యక్షులు రాజేష్ కుమార్, సెక్రటరీ సలాం, యూనియన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎల్లారెడ్డి, గద్వాల మున్సిపల్ ఆర్ఐ రాములు, యూనియన్ సభ్యులు తదితరులుపాల్గొన్నారు.

## ఆలయాలను దర్శించుకున్న ఎమ్మెల్యే విజయుడు



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** అష్టదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు స్వామివారి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు వీరికి ఆలయ ఈవో పురేందర్ కుమార్, ఆలయ కమిటీ మెంబర్ వెంకటనారాయణ రెడ్డి ఆలయ చెక్కులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారి స్వామివారి ఆలయాల విశిష్టతల గురించి ఆలయ అర్చకులు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు రుక్కుద్దీన్ దుబ్బ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్



**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్ :** బీసీ స్టడీ సర్కిల్ మహబూబ్నగర్ ఆధ్వర్యంలో గ్రూప్ 1, 2, 3, 4 పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఫిబ్రవరి రెండు నుండి ప్రారంభించారు. మొత్తం 100 రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా 306 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 100 మందిని డిగ్రీ మార్కుల ఆధారంగా ఎంపిక చేసి ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ సంచాలకురాలు ఎ. స్వప్న శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 80 శాతం హాజరు కలిగిన అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ అందిస్తున్నారు.

## బాధితులకు ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే మేఘూరెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్:** కన్మనూరు గ్రామంలోని చెన్నగళ్ళ జయమ్మ భర్త చెన్నగళ్ళ రమేష్ ఆకస్మికంగా గుండె సంబంధిత జబ్బుతో బాధపడుతు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స నిమిత్తం ఎక్కువ డబ్బు అవసరం కావడంతో కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా చికిత్సకు సరిపడేంత డబ్బు లేకపోవడంతో ఈ విషయాన్ని కన్మనూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు అగ్గి రాములు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి అత్యవసరంగా చికిత్స నిమిత్తం రూ. 1,50,000 ఎల్‌వోసి అందజేశారు. ఎలక్షన్ సమయంలో మీ కుటుంబంలో బిడ్డగా పని చేస్తానని ఇచ్చిన మాట నిలుపుకోవడంతో కన్మనూరు కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత దాసరి కొండప్పను సన్మానించిన దామరగిద్ద పోలీసులు



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** శనివారం మధ్యాహ్నం పద్మశ్రీ అవార్డు గ్రహీత అయినా దామరగిద్ద మండలానికి చెందిన దాసరి కొండప్పను దామరగిద్ద ఎస్సై వసంత, పోలీస్ సిబ్బంది పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించి 4000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఎస్సై వసంత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మశ్రీ అవార్డులలో దామరగిద్ద మండలానికి చెందిన దాసరి కొండప్పకు బుర్ర వీణ వాయిద్యంలో పద్మశ్రీ అవార్డు రావడం మనందరికీ ఎంతో గర్వకారణం అని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అరుణ్, పోలీసు సిబంది మొదలగువారు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో రోడ్ల వెడల్పు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఘనతే

### - సమాజ్వాది పార్టీ జిల్లా అధ్యక్షులు జానంపేట రాములు





**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి మున్సిపాలిటీ లో రోడ్ల వెడల్పు చేపట్టిన ఘనత మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిదేనని సమాజ్వాది పార్టీ జిల్లా అధ్యక్షులు జానంపేట రాములు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు మధ్యలో డివైడర్ ఏర్పాటు చేసి, డివైడర్ మధ్యలో అలంకరణ కోసం రెండు కోట్ల 30 లక్షలు టెండర్ వేసి, వనపర్తి లో కేటీఆర్ వస్తున్నాడని ఈ రోడ్డును హరిబెరీ గా తయారు చేసి మొక్కలు నాటడం జరిగిందని, నాటిన రోజు నుండి ఇప్పటి వరకు ఐదు నెలలు కావస్తుందని, ఇప్పటికే 100 నుంచి 200 చెట్లు ఎండిపోయాయని ఆయన తెలిపారు. చెట్ల మధ్యలో ఉన్న పూల మొక్కలు ఎక్కడికక్కడ ఎండిపోతున్నాయని, కనీసం ఒకరోజు తర్వాత ఒకరోజు నీళ్లు పట్టే దిక్కులేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చెట్లు మున్సిపాలిటీ పరిధిలోకి వస్తదా లేక టెండర్ పాడిన మధ్యవర్తికి వస్తదా మన మున్సిపాలిటీ కమిషనర్ చెప్పాలని, ఇంకా ఎండాకాలమే రాలేదు ఇప్పటికే చాలా చెట్లు ఎండిపోతున్నాయని అన్నారు. రాజీవ్ గాంధీ చౌరస్తా నుంచి చింతల హనుమాన్ వరకు హైదరాబాదు రోడ్డు పానుగల్ రోడ్డు లో చెట్లు నాటడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు మూడు చెట్లు ఎండిపోయాయని, కౌన్సిల్ సమావేశంలో ప్రజల సమస్యలపై మాట్లాడేది పోయి రాజకీయాల గురించి మాత్రమే మాట్లాడారని ఆయన విమర్శించారు. ప్రజలు కట్టిన పనుల నుంచి జీతాలు తీసుకుంటూ ప్రజలనే మర్చిపోయిన చైర్మన్, మా పరిపాలనలో రోడ్డు వెడల్పు చేశామని చెప్పుకుంటున్న చైర్మన్ చెట్లు ఎండిపోతుంటే ఎందుకు మాట్లాడటం లేదు అని, దీనికి బాధ్యులు ఎవరు, దీనిపై మున్సిపల్ చైర్ పర్సన్ , ఎమ్మెల్యే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.

# అవగాహనతోనే క్యాన్సర్‌ను శాశ్వతంగా నిర్మూలించగలం

### - ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి. రవి కుమార్







**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణ శివారులోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరికి క్యాన్సర్ పై అవగాహన కల్పించినప్పుడే దానిని శాశ్వతంగా నిర్మూలించగలమని అన్నారు. క్యాన్సర్‌ను నిర్మూలించడంలో ముఖ్యభూమిక డాక్టర్లదేనని వైద్యులకు మరొక పేరు వైద్యో నారాయణ హరి అంటారని గుర్తు చేశారు. సమాజంలో స్మోకింగ్, గుట్కా, పొగాకు నమలడం, సెకండ్ హ్యాండ్ స్మోకింగ్, ఆల్కహాల్, ఒబేసిటీ, వ్యాయామం చేయకపోవడం, డ్రగ్స్, దీర్ఘకాలంగా మందులు వాడడం తదితర కారణాల మూలాన క్యాన్సర్ రావడానికి అవకాశం ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి ఈ క్యాన్సర్ మహమ్మారి గురించి సామాన్యులకు అవగాహన కల్పిస్తే శాశ్వతంగా నిర్మూలించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగలేడు డిఫెన్స్ కౌన్సిల్ జి. ఉత్తరయ్య, అసిస్టెంట్ డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం శ్రీదేవి, డాక్టర్లు సిఎస్ఆర్ఎమ్ఓ, రవిశంకర్ ఆర్ఎంఓ బంగారయ్య, ప్రొఫెసర్లు అరుణ కుమారి, కిరణ్మై, జేరూహా, అరుణ్ జ్యోతి, డాక్టర్లు, న్యాయవాదులు నరేందర్ బాబు, శంకర్, త్రినాధ్, చిరంజీవి, రేణుక, ప్రవీణ్ సఖి సెంటర్ నిర్వాహకురాలు కవిత, స్టాఫ్ నర్సులు, హాస్పటల్ సిబ్బంది లోక్ అదాలత్ సిబ్బంది నాగరత్నమ్మ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలలు అందరు సురక్షిత వాతవరణంలో పెరగాలి



**అలంపూర్ మేజర్ న్యూస్ :** %గ్గానూ% క్యాతూరు లో మహిళ శిశు సంక్షేమ శాఖ వారి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల సంరక్షణ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా బి నరసింహ గారు హాజరై బాల్యం పిల్లల హక్కు అని వారు అందరూ కూడా స్వేచ్ఛా వాతావరణంలో పెరగాలనీ తేలిపారు, చిన్న వయసు నుండి లక్ష్యం పెట్టుకొని చదవాలని సూచించారు. ఆడపిల్లల పై సోదరాబావం తో ఉండాలని తేలిపారు. పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇంకా కార్యక్రమలు చేస్తుంది, ఏదైనా సమస్యలు కలిగి ఉంటే డయల్ 100 లేదా 1098 ఫోన్ చేయలని తేలిపారు, బాలల లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2012 గురించి తెలియజేస్తూ లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించేందుకు ఈ చట్టం రూపొందించారని,ఈ చట్టంలో బాలబాలికలకు సమానమైన రక్షణ లభిస్తుంది, ఇటీవల కాలంలో ప్రతి చోట ఎదురవుతున్న సమస్య లైంగిక వేధింపులు, కుటుంబ సభ్యులు మరియు ఇతర వ్యక్తుల చేతుల్లో బాలలు లైంగిక వేధింపులకు గురవుతున్నారు. కాబట్టి ఎవరైనా ముట్టుకున్నప్పుడు ఏది సురక్షితం ఏది ఆసురక్షితం అనే విషయం విషయం తెలుసుకోవాలి. బాలలు ఎవరి నుంచైనా ఇలాంటి సమస్య లేదు ఇలాంటి వేధింపులకు గురవుతున్నట్లు తెలిస్తే వెంటనే 100 లేదా 1098కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలి వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా ఎస్ఐ నాగరాజు గారు మాట్లాడుతూ చిన్న వయసులోనే పెళ్లిలు చేయడం చట్ట రీత్యా నేరం అని చెప్పారు, అయితే ఇలా బాల్య వివాహం చేస్తున్నట్లు తెలిస్తే గ్రామంలో ఉండే బాలల పరిరక్షణ కమిటీ కి లేదా డయల్ 100 లేదా 1098 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. సామాజిక మద్యమం వల్ల పిల్లలు చెడు అలవాట్లు కు లోనై అవకాశం ఉన్నది కాబట్టి బాలల అందరూ కూడా కేవలం మంచి విషయాల కోసం మాత్రమే ఫోన్స్ ఉపయింగించుకోవలని తెలిపారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జయమ్మ బేటీ బచావో బేటీ పఢావో పై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జయమ్మ, భరోసా కోఆర్డినేటర్ శివవాణి, సామాజిక కార్యకర్త పద్మ, స్కూల్ ప్రిన్సిపాల్ మాధవి, సూపర్‌వైజర్ చైల్డ్‌లైన్ నవీన్, మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుడి నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో వెలసిన ఆది బసవన్న దేవాలయానికి శివ స్వాముల సన్నిధానానికి రేకుల షెడ్డు నిర్మాణానికి 100116/- రూ. అందించిన దాత శ్రీరంగపురం పిఏసిఎస్ చైర్మన్ జగన్నాథం నాయుడు. ఈ సందర్భంగా ఆది బసవేశ్వర నిర్వహణ కమిటీ సభ్యులు శ్రీరంగపురం పిఏసిఎస్ చైర్మన్ జగన్నాథం నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆది బసవేశ్వర నిర్వహణ కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు, సందు రవి యాదవ,గంగాధర్ యాదవ్, సిట్టిరజుల శివ, మహేష్, వెంకటాపురం ఏళ్లస్వామి, క్రాంతి, శ్రీను, రాజు, మల్లేష్, జగదీష్, కుమార్, రాముడుమరియు శివ స్వాములు పాల్గొన్నారు.

## ముచ్చింతల గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా శ్రీరామ్ రెడ్డి



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల పరిధిలోని ముచ్చింతల గ్రామంలో నూతన స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు తీసుకున్న ఏఈ శ్రీరామ్ రెడ్డికి శు భాకాంక్షలు తెలిపిన గ్రామపంచాయతీ కార్యదర్శి నరేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరిత హర్షవర్ధన్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ సంగిరెడ్డి దశరథ్ రెడ్డి ,మాజీ ఉపసర్పంచ్ గౌని విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సంగిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మరియు గ్రామ పెద్దలు కోట్ల తిరుపతిరెడ్డి మాజీ సర్పంచ్, గుంజ దేవేంద్రమ్మ- శ్రీనివాసులు ఎంపీటీసీ, గౌని గోవర్ధన్ రెడ్డి మండల నాయకుడు, మహిపాల్ రెడ్డి, మురళి యాదవ్, గంగిరెడ్డి సురేందర్ రెడ్డి, పాషా సోషల్ మీడియా,కావాలి విష్ణు నాగరాజు రవి, కోట్ల పెద్ద రామకృష్ణారెడ్డి, సేరి వెంకటరెడ్డి, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెద్దమందడి, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ముందరి తాండలో శనివారం ఉదయం మూడవత్ మిర్యాలీ అనే వృద్ధురాలు మృతి చెందింది. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి విషయం తెలియగా ఆ కుటుంబానికి ప్రగాఢ సాను భూతి తెలిపి మృతురాలి అంత్యక్రియల నిమిత్తం రూ. 5 వేలు ఆర్థిక సాయం ముందరి తాండ గ్రామ మాజీ సర్పంచ్ జయంతి శంకర్ నాయక్ ద్వారా అందజేశారు. ఆర్థిక సాయం అందించిన వారిలో గ్రామ కాంగ్రెస్ ముఖ్య నాయకులు సక్రు నాయక్, కిషన్ నాయక్ ,గోపాల్ నాయక్, చందు నాయక్, కొండ నాయక్ , దేవుజా నాయక్, సుఖ్య నాయక్ , నర్సింగ్ నాయక్‌లు ఉన్నారు. మృతురాలి కుటుంబ సభ్యులు భీచ్యనాయక్, కిష్టు నాయక్, గోపాల్ నాయక్ లు ఎమ్మెల్యే మేఘారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించండి



**వడ్డేపల్లి మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ భద్రతా నియమాలు పాటించి సురక్షితమైన ప్రయాణం చేయాలని శాంతినగర్ సిఐ శివశంకర్ గౌడ్ అన్నారు. పోలీస్ బృందం శాంతినగర్ లోని ప్రధాన రోడ్డుపై వాహనాల తనిఖీ నిర్వహించారు .బైక్ లపై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కార్లలో వెళ్లేవారు సీట్ బెల్టు పెట్టుకోవాలని వాహనదారులకు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని ఎస్సైబి నరేష్ అన్నారు. హెడ్ కానిస్టేబుల్‌వెంకటస్వామిగౌడ్. కానిస్టేబుల్‌ప్రకాశం. డ్రైవర్‌మనోహర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ సలహాదారు కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి

## - ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర సచివాలయంలోని గ్రౌండ్ ఫ్లోర్ లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కార్యాలయాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీల ప్రభుత్వ సలహాదారుగా ఎంపికైన షబ్బీర్ అలీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనార్టీల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ముందు చూపుతో ప్రభుత్వ సలహాదారుడిగా షబ్బీర్ అలి ని ఎంపిక చేసిందని, శనివారం సచివాలయంలో ప్రత్యేక కార్యాలయంను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. షబ్బీర్ అలీని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శాలువా పుష్పగుచ్ఛంతో సన్మానించి అభినందనలు తెలిపారు.

# కార్మిక ప్రజా రైతు వ్యతిరేక సమ్మెను జయప్రదం చేయండి. వి నరసింహ



**ఐజ మేజర్ న్యూస్ :** సిఐటియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో అయిజ హమాలి భవనం ముందు ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త ఒకరోజు సమ్మెను జయప్రదం చేయాలని గోడపత్రిక విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సిఐటియు జిల్లా కార్యదర్శి వివి నరసింహ మాట్లాడుతూ కేంద్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చినట్లు బిజెపి పార్టీ ప్రజలు రైతులు వ్యవసాయ కూలీలు కార్మిక వర్గం సమస్యలపై దృష్టి పెట్టకుండా ఈ దేశంలో ఉన్నటువంటి పెట్టుబడుదారులకు భూస్వాములకు దేశ సంపదను దోచి పెట్టేందుకు పరిపాలన సాగిస్తుందని బిజెపి 10 సంవత్సరాలు అధికారంలో ఉండి రైతంగం కార్మిక వర్గ సమస్యల పరిష్కరించలేదని కేవలం అచ్చా దిన్ విశ్వగురు ఆత్మనిర్భార్ భారత్ మేక్ ఇన్ ఇండియా అని మోసపూరిత నినాదాలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగ సమస్యను పెంచి పోషిస్తుందని రైతులకు వ్యవసాయాన్ని పండగ చేస్తామని చెప్పి వ్యవసాయ రంగం మొత్తం సంక్షోభంలో కొరుకుపోయేటట్టు చేసినారని గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు ఉపాధి లేకుండా పోతుందని మరోపక్క భారతదేశంలో సంపదను ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా పెట్టుబడుదారులకు దోపిడిదారులకు కట్టబెడుతున్నారని పౌర హక్కులకు భంగం వాటిలోతోందని మహిళల పైన దాడులు హత్యలు అత్యాచారాలు నానాటికి పెరిగిపోతున్నాయని నిత్యవసర వస్తువుల ధరలు పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై భారాలు మోపుతున్నారని స్వయం ప్రతిపత్తి సంస్థలను రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తున్నారని వీటి పరిరక్షణతో పాటు అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేసి కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడులను రద్దు చేయాలని తదితర డిమాండ్ల సాధన కొరకు భారత రాజ్యాంగ లౌకిక పరిరక్షణ కొరకు జరుగుతున్న ఫిబ్రవరి 16 సమ్మెను ఐజ మండలంలోని ప్రజలు రైతులు వ్యవసాయ కూలీలు కార్మిక వర్గం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఈశ్వర్ కమిటీ సభ్యులు శంకర్ గౌడ్, ఏసేపు,రాముడు,మౌలాలి, మహేందర్, ఆంజనేయులు, రాజు, గోవిందు, పేతురు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జన్మదినం సందర్భంగా అన్నదానం

## - ఆశ్రమంలో అన్నదానం ఏర్పాటు చేసిన బంగారు వెంకటేష్






**రాజాపూర్, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి, జడ్చర్ల మాజీ శాసనసభ్యులు, భారత రాష్ట్ర సమితి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చెర్లకోల లక్ష్మా రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జడ్చర్ల పట్టణ శివారులోని శ్రీ సత్తేశ్వర సేవా ఆశ్రమంలో రాజపూర్ మండలం బీఆర్ఎస్ యూత్ వింగ్ అధ్యక్షులు బంగారు వెంకటేష్ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బంగారు వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం ఎందరో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోకూడదని ఎమ్మెల్యే పదవిని సైతం త్యాగం చేసి రాష్ట్ర సాధనలో తొలి మెట్టు వేసిన లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా మానసిక దివ్యాంగులకు అన్నదానం నిర్వహించడం అదృష్టంగా భవిస్తున్నాని అన్నారు. ఈ కార్యక్రమం ఎంపీటీసీ శేఖర్ గౌడ్ పార్టీ నాయకులు విజయ్ కుమార్, కెసిఆర్ సేవాదళ్ మండల అధ్యక్షులు సున్నపు శ్రీనివాస్, యూత్ వింగ్ నాయకులు అనిల్ కుమార్, మైపాల్, రాజు, భారత రాష్ట్ర సమితి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వత్తుగుండ్ల లో పట్టాపగలే భారీ దొంగతనం 9 లక్షల రూపాయలు చోరీ





**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వత్తుగుండ్ల గ్రామంలో శనివారం మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో నడిమింటి లాలాప్ప ఇల్లు నిర్మాణ పనులకోసం ప్రవేట్ బ్యాంకులో 10 లక్షల రూపాయలు లోన్ పెట్టుకున్నాడు అందులో గత మూడు రోజులు క్రితం అందులో 7 లక్ష రూపాయలు డ్రా చేసుకొని శెనగ కాయ అమ్మిన పైసలు 2 లక్షల రూపాయలు మొత్తం 9 లక్షల రూపాయిలు ఇల్లు పనుల కోసం తెచ్చుకున్నాట్లు బాధితుడు తెలిపారు వ్యక్తి గత పనులకోసం ఉదయం బాధితుడు నారాయణ పెట్ కు వెళ్లి మధ్యాహ్నం ప్రాంతంలో ఇంటికి వచ్చి ఇల్లు తెరచి చూసేవారు ఇంట్లో పెట్టే చిందర వందర పడడంతో అది గమనించిన బాధితుడు స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ వసంత పేటా సి ఐ రవిబాబు క్లూస్ టీం రవి శివకుమార్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.

## శ్రీ లక్ష్మీ గోశాలకు విరాళం

**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలానికి చెందిన పిట్టల వీరన్న శ్రీ లక్ష్మీ గోశాలకు పదివేల రూపాయలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా పిట్టల వీరన్నకు ఆ గోమాత ఆశీస్సులు వారికి వారి కుటుంబం పై ఎల్లప్పుడూ ఉండాలని, గోశాల సభ్యులు మనస్ఫూర్తిగా కోరుకున్నారు. అదేవిధంగా పిట్టల వీరన్నకి గోశాల సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామ పంచాయతీ లకు ప్రత్యేక పాలన అధికారులు

**రేవల్లి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఉత్తర్వుల మేరకు, రేవల్లి మండలాల్లో 12 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేయడం జరిగిందని, వీరు రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల వరకు కొనసాగుతారని రేవల్లి మండల ఎంపీడీవో సుజాత తెలిపారు. జనవరి 31న అన్ని గ్రామాల సర్పంచ్ ల పదవి కాలం ముగిసిన నేపథ్యంలో, మండలంలోని గౌరీదేవి పల్లి, గొల్లపల్లి, నాగపూర్ గ్రామాలకు ఎంపీడీవో సుజాత, కొంకలపల్లి, రేవల్లి, శానాయి పల్లి గ్రామాలకు ఎంపీఓ భవాని, పాత తాండ, తల్పునూర్ గ్రామాలకు తహసిల్దార్ లక్ష్మీదేవి, చెన్నారం, కేశంపేట్ గ్రామాలకు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ అనిల్ కుమార్, బండరాయి పాకుల, చిర్కపల్లి ఇరిగేషన్ ఏఈ. వెంకటయ్య అందరూ కూడా ఫిబ్రవరి 1తేదీ నుంచి ప్రత్యేక అధికారులుగా విధుల్లో చేరినట్లు పేర్కొన్నారు.

## ఉమ్మడి మండల బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం విజయవంతం చేయండి :వెంకటస్వామి

**శ్రీరంగాపురం** మండలం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు తెలియజేయడమేమనగా ఈ నెల 4తేది రోజు బి.అర్. యస్ పార్టీ పెబ్బేరు కార్యాలయంలో రేపు ఉదయం 10 గంటలకు ప్రజాప్రతినిధులకు, మాజీ ప్రజాప్రతినిధులకు, పార్టీ అన్ని విభాగాల శ్రేణులతో, సోషల్ మీడియా, అందరితో విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొననున్న మాజీ వ్యవ సాయ మంత్రివర్యులు,సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. అభిలాష్ రావ్ వస్తున్నారు. కావున మండలం ఎంపీపీ వైస్ ఎంపీపీ గ్రామల ప్రెసిడెంట్లు కో-ఆప్షన్ సభ్యులు,మార్కెట్ చైర్మెన్ లు, వైస్ చైర్మెన్ లు,డైరెక్టర్లు, సింగిల్ విండో చైర్మెన్లు, వైస్ చైర్మెన్లు,డైరెక్టర్లు,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,సోషల్ మీడియా వారియర్స్, బిసి,యస్సి, యస్టి, మైనారిటీ, మహిళా, యూత్, రైతు, కమిటీల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కమిటీల అధ్యక్షులు అందరు అధిక సంఖ్యలో రాగలరని మనవి.

## సర్పంచ్ ఉప సర్పంచ్ లకు సన్మానం



**గోపాలపేట మేజర్న్యూస్:** గోపాలపేట మండల కేంద్రంలో గ్రామ సర్పంచిగా పనిచేసిన శ్రీనివాసుల, ఉప సర్పంచ్ శివకు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు ఐదు సంవత్సరాలు సర్పంచ్ పదవి కొనసాగించి అందరి తో మంచి అనిపించుకుని బాధ్యతల నుంచి తప్పుకున్నారు ఐదు సంవత్సరాలు గ్రామ అభివృద్ధికి తోడ్పడుతూ దేవాలయాల జరుగు మహోత్సవాలకు ముందుండి పనిచేశారు అందరితో కలుపు కలుపుగోలుగా ఉంటూ పదవి చేపట్టారు వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ఆర్టీఐ చైర్మన్ కొంకి రమేష్ శాలువా కప్పి పూలమాలవేసి సన్మానం చేశారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులకు అభినందన



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు శనివారం నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగిన జిల్లా స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్షలో అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లాలో ప్రథమస్థానం ద్వితీయ బహుమతులు గెలుచుకొని రాష్ట్ర స్థాయి ప్రతిభా పరీక్షకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏం మల్లికార్జున్ తెలిపారు.ఈ సందర్బంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు వైష్ణవి, లాల్ కుమార్‌లను మరియు విద్యార్తులను ఈ స్థానంలో నిలిచేలా కృషి చేసిన పాఠశాల సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు వెంకటేష్‌ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.మల్లికార్జున్, ఉపాధ్యాయ బృందం ప్రత్యేక శుభాభినందనలు తెలియజేశారు.

# ఘనంగా లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు

### - కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ శ్రేణులు





**రాజాపూర్ మేజర్ న్యూస్ :** మాజీమంత్రి, జడ్చర్ల మాజీ శాసనసభ్యులు, మహబూబ్‌నగర్ జిల్లా భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు డా. చర్ల కోల లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు శనివారం రాజాపూర్ మండల కేంద్రంలో భారత సమితి నాయకులు ఘనంగా నిర్వహించారు. రాజాపూర్ ముఖ్య కూడలిలో ఏర్పాటు చేసిన భారీ కేకును మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కట్ చేసి పలువురు తినిపించారు. లక్ష్మారెడ్డి రాజాపూర్ ముఖ్య కోడలిలోకి చేరుకోగానే బాణాసంచా పేలుస్తూ ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అక్కడినుండి జడ్చర్ల పట్టణంలోని చంద్ర గార్డెన్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి రాజాపూర్ మండల కేంద్రం నుండి బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వెళ్లి రక్తదానం చేశారు. తన జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు మాజీమంత్రి లక్ష్మారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయం స్థల సేకరణకు కలెక్టర్‌కు వినతి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నిర్మించుకునేందుకు స్థలం సేకరించాలని కోరుతు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు శనివారం కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కలెక్టర్ కు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ భవన నిర్మాణం కోసం వినతి పత్రం అందజేయడం జరిగిందని, ఎంతోకాలంగా వనపర్తి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని, వనపర్తి పట్టణ పరిధిలో సుమారు 2-00 ఎకరాల వరకు స్థలం కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేసి కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్తల లక్కాకుల సతీష్ , కౌన్సిలర్స్ బ్రహ్మం ,సుమిత్ర యాదగిరి, లక్ష్మీ రవి యాదవ్, జయసుధ మధు గౌడ్, వెంకటేశ్వర్లు, చీర్ల సత్యం, విభూతి నారాయణ, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, వనపర్తి పట్టణ ఓబిసి అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ , వనపర్తి జిల్లా నాయకులు రామ్ రెడ్డి, ఆర్ బి రవి, ఈశ్వర్ గౌడ్, నరేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయాలి - జిల్లా టిఆర్ఎస్ నాయకులు షేక్ జహంగీర్



**వనపర్తిటౌన్, మేజర్న్యూస్:** ప్రభుత్వం వెంటనే స్పందించి పేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయాలని జిల్లా టిఆర్ఎస్ నాయకులు షేక్ జహంగీర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటకెక్కిన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అనారోగ్యం బారిన పడి ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్యం చేయించుకొని ఆ బిల్లులన్నీ జత చేసి ప్రభుత్వానికి సమర్పించుకుంటే కొద్దో గొప్పో వచ్చే ఆ డబ్బులకు సంబంధించిన సీఎంఆర్ చెక్కులు దాదాపుగా రాష్ట్రం మొత్తం వేల సంఖ్యలో పెండింగ్లో ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలల కాలం గడుస్తున్న చెక్కులు రెడీగా ఉన్నా కేవలం రాజకీయ కారణాలతో ఈ చెక్కుల పంపిణీ జరగడం లేదని, పేదలకు అందాల్సిన ఆర్థిక సాయం రాష్ట్ర మొత్తం అందకపోవడంతో పేదలు సీఎంఆర్ఎఫ్ చెక్కుల కొరకు ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు. దాదాపు రాష్ట్రం మొత్తం 350 కోట్ల రూపాయల పేదల ఆర్థిక సాయం ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. దాదాపు 80 వేల మంది పేదలు సీఎంఆర్ఎఫ్ చెక్కుల కొరకు ఎదురు చూస్తున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## జెడ్‌పిహెచ్ఎస్ వింజమూరు విద్యార్థికి ప్రథమ బహుమతి





**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్న్యూస్:** శనివారం జిల్లా కేంద్రంలో సోషల్ ఫోరం నిర్వహించిన సోషల్ టాలెంట్ పరీక్ష లో జెడ్పిహెచ్ఎస్ వింజమూరు విద్యార్థి హెచ్ భీమేశ్వరి పదవ తరగతి విద్యార్థిని ప్రథమ బహుమతి సాధించింది .సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్, ఉపాధ్యాయులు బృందం మరియు గ్రామ సర్పంచ్ నారాయణరెడ్డి గ్రామ పెద్దలు భీమేశ్వరిని అభినందించారు .విద్యార్థిని ఈనెల 10న నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించి వాహనం నడపాలి అయిజ సబ్ ఇన్స్పెక్టర్



**అయిజ మేజర్ న్యూస్ :** ఐజ పట్టణ పరిధిలోని అయ్యప్ప టెంపుల్ ముందు ఎస్సై నరేష్ కుమార్ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు పలు సూచనలు చేశారు సరైన పత్రాలు హెల్మెట్లు లేని వారికి ఫైన్లు వేశారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు తప్పక హెల్మెట్ ను ధరిస్తూ సరైన పత్రాలను దగ్గర ఉంచుకొని వాహనాన్ని నడపాలని లేనిపక్షంలో భారీ ఫైన్లు వేసే ఆస్కారం ఉంటుంది, కాబట్టి ఫైన్లకు భయపడే కాక మీ ఆరోగ్యాన్ని మీ కుటుంబ రక్షణను దృష్టిలో ఉంచుకొని తప్పక రోడ్డు భద్రత సూచనలు పాటించాలని చెప్పుకొచ్చారు. ఎస్సై నరేష్ తోపాటు పోలీసులు కానిస్టేబుల్ లు ఉన్నారు.

## కొమిరెడ్డిపల్లిలోఅక్రమంగాఇసుక రవాణా చేస్తున్న మాఫియా

### - రాత్రి అయితే చాలు ప్రభుత్వాదానికి గండి



**మూసాపేట్ మేజర్‌న్యూస్:** మూసాపేట్ మండల పరిధిలోని కొమ్మిరెడ్డిపల్లి పెద్దవాగు నుండి ప్రతిరోజు మినీడీసీఎంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు. గ్రామానికి చెందిన 10 మినీ డీసీఎంలు ప్రతిరోజు తెల్లవారుజామున 3. గంటల నుండి 5 గంటల వరకు ఒక్కొక్క బండి మూడు నుంచి నాలుగు ట్రిప్పుల ఇసుకను పెద్దవాగు నుండి అక్రమంగా ఇతర గ్రామాలకు తరలించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని అక్రమ ఇసుక తరలించకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## క్యాన్సర్ నివారణకు కృషి చేయండి

### - జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి గంట కవితాదేవి




**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** క్యాన్సర్ నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా న్యాయసేవాధి కార సంస్థ కార్యదర్శి, పిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గంట కవితాదేవి కోరారు. అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకోని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంతో శనివారం ఉదయం స్థానిక వ్రావసాయ మార్కెట్ యార్డులో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి కవిలాదేవి మాట్లాడుతూ రైతులు, కూలీలు, హమాలీలు బీడిలు, సిగరెట్లు, మద్యానికి బానిస కావద్దన్నారు. అలవాటు పడితే క్యాన్సర్ బాలిన పడే అవకాశాలుంటాయని, వీటికి దూరంగా ఉండాలన్నారు. తమ శరీరాన్ని అదుపులో పెట్టుకోవాలని, బరువు పెరగకుండా ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. వాయు కాలుష్యం వల్ల కూడా క్యాన్సర్ వచ్చే ఏమాదం ఉందని, ప్రతి ఒక్కరు మాస్క్ పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ న్యాయవాదులు వి. రాజేందర్, లక్ష్మన్న, జి. ప్రభాకర్, మార్కెట్ యార్డ్ సెక్రెటరీ వి. నర్సింహా, రైతు కూలీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం మార్చేందుకే..

### : అదనపు కలెక్టర్ తిరుపతిరావు



**వీపనగండ్ల, మేజర్‌న్యూస్:** ప్రస్తుతం ఉన్న తహసీల్దార్ కార్యాలయాన్ని అన్ని వసతులతో కూడిన భావనంలోకి మార్చేందుకు గాను అదనపుకలెక్టర్ తిరుపతిరావు శనివారం వీపనగండ్లలో పర్యటించడం జరిగింది. ప్రస్తుతం ఉన్న ప్రయివేట్ భవనం అసౌకర్యంగా ఉండడం కారణంగా భావన మార్పుకోసం రావవడం జరిగిందని అదనపు కలెక్టర్ వివరించారు. కార్యాలయం కోసం స్థానిక బిసి బాలుర వసతి గృహ భవనం. బీసీ కాలనీ పిఎస్ పాఠశాల భవనం. పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనంతో గ్రామానికి చెందిన వంగూరు మోహన్ రెడ్డికీ చెందిన భవనాన్ని అదనపు కలెక్టర్ పరిశీంచడం జరిగింది. మండల ప్రజలకు. కార్యాలయ నిర్వహణకు అనుగు ణంగా ఉండే విధంగా భావనంలోకి కార్యాలయాన్ని మార్చడం జూరుగుతుం దన్నారు. అంతకుముందు తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిం చారు. పరిశీలన కార్యక్రమంలో తహసీల్దార్ వరలక్ష్మి. రైతు సమన్వయసమితి మాజీ అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య. రాంబాబు. లోడుగు రాజు పాల్గొన్నారు.

# ఆరోగ్య సూత్రాల అంశాలపై 9న అవగాహన సదస్సు

### - పోస్టర్ ఆవిష్కరణ చేసిన కలెక్టర్ రవినాయక్ - ఆరోగ్య సూత్రాలు అంశాలపై అవగాహన సదస్సు

**మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ :** కలెక్టర్ రవి నాయక్ చేతుల మీదుగా శనివారం అవగాహన సదస్సు పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు. ప్రోగ్రాం కు సైకాలాజి ఫ్యాకల్టీ డాక్టర్ జంగం విశ్వనాథ్ పాలమూరు యూనివార్సిటీ అసిస్టెంట్ ప్రొపెసిర్, డ్రాక్టర్ వాసు చైతన్య, హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి కలెక్టర్ రవినాయక్ ముఖ్యఅతిథిగా హాజరవుతారు. కలెక్టర్ మాట్లాడుతూ, మంచి ఆలోచనతో పని చేయండి, మంచి నిర్ణయాలు తీసుకున్నారని నిర్వాహకులను కొనియాడారు. కార్యక్రమంలో గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ సెక్రటరీ భరత్ కుమార్, మరియు బంజారా గిరిజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షులు సంతోష్ రాథోడ్,శ్రీను నాయక్, బాలాజీ నాయక్,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుల నియామకం

### - నియామక పత్రాలు అందజేసిన దుష్యంత్ రెడ్డి



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు శనివారం మండల ఉపాధ్యక్షులుగా నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి నియామక పత్రాలను అందజేశారు. మండల ఉపాధ్యక్షులుగా నియామక పత్రాలు అందుకున్న వారిలో తిరుమలా పూర్ గ్రామాని కి చెందిన పోలేపల్లి యాదయ్య, గుండ్ల పొట్లపల్లి గ్రామానికి చెందిన కే.శంకరయ్య, వెంకటేష్ నాయక్, కృష్ణయ్య తదితరులు ఉన్నారు. నూతనంగా కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ మండల ఉపాధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన పోలేపల్లి యాదయ్య, గుండ్ల పొట్లపల్లి గ్రామానికి చెందిన కే.శంకరయ్య, వెంకటేష్ నాయక్, కృష్ణయ్యలు మాట్లాడుతూ తమకు మండల ఉపాధ్యక్షులుగా పదవి వచ్చేందుకు కృషి చేసిన జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్ కు, పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఈ సందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కోస్గి మల్లేష్, శివ, రమేష్, శ్రీశైలం, నారాయణ నాయక్ శ్రీహరి, రఘు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

### - జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ సంబరాల్లో డీఈవో రవీందర్ - ముగిసిన జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు



**మహబూబ్ నగర్ విద్యా విభాగం మేజర్ న్యూస్ :** విద్యార్థులు కేవలం ఒకటి రెండు వృత్తి విద్యలకే పరిమితం కాకుండా శాస్త్రవేత్తలుగా ఎదగాలని మహబూబ్ నగర్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రవీందర్ ఆకాంక్షించారు. స్థానిక ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జన విజ్ఞాన వేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రశ్నించేతత్వం పెంపొంది, పిల్లలు ఉన్నతంగా ఎదగాలని విద్యార్థులకు ఆయన సూచించారు. విద్యార్థులు తమ అభ్యసించిన జ్ఞానాన్ని ఆచరించాలని అప్పుడే దాని విలువ పెరుగుతుందని అన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలోని 13 మండలాల నుంచి వచ్చిన 105 మంది విద్యార్థులు బృందాలుగా ఏర్పడి సైన్స్ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొంచున్నారు. అనంతరం వీరందరికీ డీఈవో బహుమతులు, ప్రశంస పత్రాలను అందజేశారు. ప్రశ్నాపత్రాల ప్రారంభ కార్యక్రమంలో ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ విజయకుమార్, ఆ కళాశాల తెలుగు విభాగాధిపతి పుష్పలత, జెవివి అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు అశోక్ గౌడ్, వేణుగోపాల వర్మ, ఉపాధ్యక్షులు వెంకటస్వామి, కోశాధికారి ప్రమోద్ కుమార్, వీరితో పాటుగా గైడ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన "చెకుముకి" విజేతలు ప్రభుత్వ పాఠశాల విభాగం తెలుగు మీడియం లో జడ్పీహెచ్ఎస్ కోడూరు, ఇంగ్లీష్ మీడియం లో మహాత్మ జ్యోతిబాపూలే హన్వాడ ప్రైవేటు పాఠశాల ఇంగ్లీష్ మీడియం విభాగంలో న్యూ రిషి హై స్కూల్ విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

### - మేఘారెడ్డిని పొగడ్తలతో ముంచెత్తిన మంత్రి



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, స్థానిక నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నా దత్తత నియోజకవర్గం నుండి ఒక వీరుడిని గెలిపించారంటూ నాయకులతో హర్షం వ్యక్తం చేస్తూ పొగడ్తలతో ముంచెత్తారు. వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
వనపర్తి జిల్లా : కొత్తకోట, మదనాపురం, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేర్ రూరల్, ఖిల్లాఘణపురం, ఏదుల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9948271112,
7702532903